NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం
7-11-2024






## సీజనల్, డిసీజెస్ పై అవగాహన కార్యక్రమం



పెద్ద దోర్నాల, నవంబర్ 6.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, పెద్ద బొమ్మలాపురం గ్రామంలో సీజనల్, డిసీజెస్ అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల. ఇజ్రాయేలు, చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ కే. సత్యనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ .మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటా,బయట, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలనిఅన్నారు.కూలర్లు, ఫ్రిజ్లు, తొట్లు, టైర్లు, కొబ్బరి బోండాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలనిప్రజలకు సూచించారు. కాచి చల్లార్చి వడబోసిన నీటిని త్రాగాలని అన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు, బోదకాలు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించి చెప్పారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు, ఉచిత మందులు పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు భాను, ఆశలు, ఏ డబ్ల్యు డబ్ల్యూ, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ప్రభుత్వ పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 6.

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలం, మండల సమైక్య భవనంలో బుధవారం ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం. ఎంపీడీవో నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగాఎంపీడీవో నాసర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్ శిక్షణ గురించి ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ప్రభుత్వ పథకాలు అందుకో నీ ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి మహిళ నిరక్షరాస్యత నుండి అక్షరాస్యత వైపు మరలాలని ఆయన అన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలు అందుకొని వీటి ద్వారా ఆర్థికంగాఅభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో వయోజన విద్యా సూపర్వైజర్ కన్నెబోయిన.వెంకటేశ్వర్లు ( మార్కాపురం), మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యతో పాటు సామాజిక అభివృద్ధివైపు,ఆర్థిక అక్షరాస్యత వైపు మరలి మహిళలు అక్షరాస్యులుగామారాలని ఆయన కోరారు.ఈ సమావేశంలోఏ.పి.ఎం..దర్శనం. పోలయ్య., సీసీలు ఆశీర్వాదం, శ్రీను, మరియు సంఘ సభ్యులు, వాలంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల 1,2,3,4, సచివాలయాలకు స్టేషనరీ పంపిణీ



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 6.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం లోని నాలుగు సచివాలయాలకు స్టేషనరీ, పెద్ద దోర్నాల మేజర్ పంచాయితీ సర్పంచి చిత్తూరి. హారిక బుధవారము, దోర్నాల 1,2,3,4, సచివాలయాలకు స్టేషనరీ, కంప్యూటర్లు,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిత్తూ రీ. హారిక మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి సక్రమంగా సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు,బ్రహ్మచారి, లోకాచారి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను అట్టహాసంగా ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



నందవరం నీలిగిరి వార్త (6 నవంబరు )

గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క గుంత కూడా పూడ్చిన దాఖలు లేవని, గుంతల లేని ఆంధ్రప్రదేశ్ గా నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ఎమ్మినూరు నియోజకవర్గ నందవరం మండల పరిధిలో ముగతి గ్రామంలో రహదారి నిర్మాణ రోడ్డు పనులను ఎమ్మెల్యే అటహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా సీఎం చంద్రబాబు నాయుడు గుంతల రోడ్లో నిర్మాణానికి 200 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. వైసీపీ విష ప్రచారాలు చేస్తుందని, వైసీపీ విష ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుపై షర్మిల ఆగ్రహం..

**విద్యుత్ భారం రాష్ట్రప్రజల పై మోపొద్దంటూ ఆందోళన..**

**షర్మిలారెడ్డి "లాంతర్లు "చేతపట్టి వినూత్న రీతిలో నిరసన..**

**35వేల కోట్ల భారం మోపిన చంద్రబాబు సర్కార్**





బ్యూరో ఇంచార్జ్ : నీలగిరి వార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."ప్రజలు ఏం పాపం చేశారు..మీకు ఓట్లు వేసి గెలిపించడమే పాపమా" అంటూ నిలదీశారు.చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారని,35వేల కోట్ల భారం మోపారని చంద్రబాబు ఏడ్చినంత పనిచేశారన్నారు.రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ బుధవారం విజయవాడలో ధర్నాకు దిగింది. ఈ ధర్నాలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి పాల్గొన్నారు.లాంతర్లు చేతపట్టి వినూత్న రీతిలో నిరసనకు దిగారు. డౌన్ డౌన్ కూటమి ప్రభుత్వం అంటూ నినాదాలు చేశారు. సర్దుబాటు ఛార్జీల పేరుతో పెంచిన కరెంటు బిల్లులను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నందుకు నిరసనగా ఈరోజు నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదు నెలల పాలనలోనే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు చంద్రబాబు అంటూ మండిపడ్డారు.ఇది హై ఓల్టేజీ షాక్ కాకపోతే ఏమిటి అని ప్రశ్నించారు.ఈనెల నుంచి ఆరు వేల కోట్ల భారం ప్రజల పై మోపుతున్నారన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

## తల్లిదండ్రులు లేని రజక పిల్లలకు, రజక విద్యాసేవ సంక్షేమ సంఘం సహకారం అందిస్తుంది

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవ లూటీ శంకర్**



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 6.

రజక పేద విద్యార్థుల అభివృద్ధికి లక్ష్యముగా రజక వృత్తిదారుల పిల్లల విద్య వికాసానికి చేయూత, 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సహం,, విద్యతోనే సామాజికముగా పురోగతి, రజక విద్యాసేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు - దేవ లూటీ. శంకర్ ఒక ప్రకటనలోబుధవారం తెలిపారు.రజక పేద విద్యార్థుల విద్యా వికాసానికి తోడుపడటమే లక్ష్యంగా కృషి చేస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోకొన్ని సంవత్సరాలుగా,ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ఆధ్వర్యంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ద్వారా నిరుపేద రజక కుటుంబాల పిల్లల విద్యాభ్యాసానికి అండగా నిలుస్తుందని శంకర్ తెలిపారు. రజక కుటుంబాలు నేటికీ ఆర్థికంగా, వెనకబడి పోవటము, చతికిల పడడంతో తమ వృత్తినే కొనసాగిస్తున్నారని, రజక వృత్తిలోనే కొనసాగుతున్నారని దేవలూటి. శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు.నిరుపేద రజక కుటుంబాల పిల్లల చదువుకు తోడ్పాటు సదాశయముతో ఉపాధ్యాయ,బృందం, రజక విద్యాసేవ సంక్షేమ సంఘం ను స్థాపించి, విద్యా వికాసానికి తోడ్పడుతున్నామని శంకర్ పేర్కొన్నారు. విద్యార్థి, విద్యార్థిని చేయాలని, నిరుపేద రజక కుటుంబాల పిల్లలకు సంక్షేమ సంఘం ద్వారా సహాయము పొందవచ్చన నీ, రజక విద్యాసేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి. శంకర్ భరోసా ఇచ్చారు. నిరుపేద రజక పిల్లల తల్లిదండ్రులు లేని పిల్లలకు రజక విద్యాసేవ సంక్షేమ సంఘం ద్వారా అన్ని రకాల సహకార అందిస్తుందని, శంకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ద్వారా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థికముగా అండ దండలుగా నిలవాలనిఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి. శంకర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, రజక విద్యసేవసంక్షేమసంఘం విస్తరింప చేస్తున్నామని శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరములు కొరకు సెల్ నెంబర్-8096646072,-6304 330529, నెంబర్లను సంప్రదించ వలనని శంకర్ కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (6 నవంబర్)

ఆసుపత్రి వైద్యులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమీక్షా సమావేశం





ఎమ్మిగనూరు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని, అతి త్వరలోనే వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రభుత్వాసుపత్రిలో హెచ్ డిఎస్ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా హెచ్ డి ఎస్ కమిటీని నియమించారు . ఇందులో చైర్మన్‌గా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సభ్యులుగా రామకృష్ణ నాయుడు, సురేష్ చౌదరి , అంబేద్కర్లు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 50 పడకల నుండి వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ లేనందున వైద్యం అందించేందుకు వైద్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారని క్రిటికల్ కేర్ ట్రీట్మెంట్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు . జరిగిన ఈ కమిటీ సమావేశంలో ఆస్పత్రి అభివృద్ధి, భవనల నిర్మాణం, తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. వంద పడకల ఆసుపత్రికి కూటమి ప్రభుత్వంనిధులు కూడా మంజూరు చేసిందన్నారు. ఆసుపత్రిలో 24 గంటల పాటు అవుట్ పోస్ట్ పోలీసు ఏర్పాటుకు ప్రతిపాదం పంపడం జరిగిందన్నారు. ఖాళీ పోస్టులను కూడా త్వరలోనే భర్తీ చేస్తామని, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మిగనూరు ప్రజలకు ఆరోగ్య విషయాల్లో వైద్యులు నిర్లక్ష్యం లేకుండా మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రిసూపరిండెంట్ సుధా, వైద్యులు మల్లికార్జున, రవి కుమార్, శ్రీ చరణ్, చిరంజీవి, సుజిత,కౌసర్ ఫాతిమా రవికిరణ్ జీవిత, హరి ప్రియాంక,సమీరా,వీరేష్ పాల్గొన్నారు.

# త్యాగాలు, పోరాటాల సమ్మిళితం సి.పి.ఐ

**అభివృద్ధిని మరచి, మతాన్ని నమ్ముకున్నబీజేపీ**

**విస్తరణే లక్ష్యంగా వందేళ్ళ సంబురం**

**సిపిఐ జిల్లా కౌన్సిల్లో కూనంనేని**




ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 6: త్యాగాలు, పోరాటాల సమ్మిళతమే భారతకమ్యూనిస్టుపార్టీ అని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. నిర్భందాలతో మొదలై త్యాగాలు, పోరాటాలతో ఎదిగందని తెలంగాణ వ్యాపితంగా లక్ష కుటుంబాలు కమ్యూనిస్టుపార్టీ నీడన ఉన్నాయని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ సి.పి.ఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సమావేశం బుధవారం పగడాల మల్లేష్ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాంబశివరావు మాట్లాడుతూ సి.పి.ఐ ఆవిర్భావంలోనే అనేక నిర్భందాలు ఎదుర్కొన్నదని, దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేశారని బ్రిటీష్కు వ్యతిరేకంగా భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపు నిచ్చింది కమ్యూనిస్టులేనన్నారు. కమ్యూనిస్టులు లేకుంటే ప్రస్తుత కశ్మీర్ ల భారతదేశ నడిబొడ్డున తెలంగాణ రగులుతునే ఉండేదని సాంబశివరావు పేర్కొన్నారు. 4 వేల మంది బలిదానం తెలంగాణ స్వరూపాన్ని, జీవన శైలిని మార్చడంతోపాటు పేదల తెలెత్తుక బ్రతికేలా చేసిందన్నారు. జమిందారులు, జాగీరుదారీ వ్యవస్థలు పోయి పేదలకు భూమి దక్కిందని అదికమ్యూనిస్టుపార్టీ పోరాట ఫలితమేనన్నారు. 99 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్తానం కమ్యూనిస్టుపార్టీ కార్మికుల, కర్షకుల, మహిళలు, యువజన, విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి అపూర్వవిజయాలు అందుకొని ఎందరికో బాసటగా నిలిచిందన్నారు. అనేక మంది వీరుల త్యాగాలపైన కమ్యూనిస్టుపార్టీ నిర్మతమైనదని ఇక ముందు కూడా ఆదిశగానే కమ్యూనిస్టుపార్టీ ప్రయాణం సాగుతుందన్నారు. డిశంబర్ 26 నుండి జరుగనున్న వందేళ్ళ సంబురంలో పార్టీ విస్తరణే లక్ష్యంగా కార్యచరణ రూపొందించినట్లు సాంబశివరావు తెలిపారు. మారిన రాజకీయపరిస్థుతులు, పాలకుల తీరు, ఆర్థిక అంతరాలు, కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తుచేస్తున్నాయని కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు కోరుకుంటున్న నేపద్యంలో వారి అవసరాలకనుగుణంగా పార్టీని విస్తరిస్తూ బలోపేతం చేస్తామన్నారు. గ్రామ గ్రామన వందేళ్ళ ఉద్యమ చరిత్ర వివరిస్తూ నూతన శక్తులను, వ్యక్తులను పార్టీ ఉద్యమం వైపు ఆకర్షిస్తూ యువతను కార్యోన్ముకులను చేస్తూ ఏడాదిపొడువునా కార్యక్రమాలు నిర్వహిస్తామని సాంబశివరావు తెలిపారు. వందేళ్ళ సంబుర సభ నల్లగొండలో డిశంబర్ 30న జరుగనున్నదని ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా సంబురాలు మొదలవుతాయని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రతీ చెట్టుకు, పుట్టకు, ప్రతి ఇంటికి ఉద్యమ చరిత్ర ఉన్నదని ఆ చరిత్రను నేటి తరాలకు తెలియజెప్పటమే లక్ష్యంగా ఖమ్మం జిల్లా సమతి ముందుకు సాగలని ఆయన తెలిపారు. దేశంలో బీజేపీ పాలనలో మంచిఏమి జరుగకపోగా అనేక ప్రజా వ్యతి రేక విధనాలు చోటు చేసుకున్నాయన్నారు. ఆర్థిక అంతరాలు పెరిగి సంపద ప్రొగు పడుతుందని ఇది భవిష్యత్తోలో అరాచకానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. బీజేపీ అభివృద్ధిని మరచి మతాన్ని నమ్ముకు న్నదని మత ప్రాతిపదికనే ప్రభుత్వ కార్యకలాలపాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. మతం అధికారం కార్పోరేట్ సంపద కలగలిసి దేశాన్ని పాలిస్తున్నాయని కూనంనేని తెలిపారు. కాంగ్రెస్పార్టీ ప్రజా వ్యతిరేకతను దేశవ్యాపితంగా సొమ్ముచేసుకోవడంలో వైఫల్యం చెందుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనసాగడం లేదని ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రభుత్వ విధానాలుండాలని మిత్రపక్షంగా కోరుకుంటున్నామని సాంబశివరావు తెలిపారు.సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు వందేళ్ళ సంబుర కార్యక్రమాలను వివరించగా, జిల్లాలోజరిగిన పార్టీ కార్యక్రమాల నివేదికను జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోకమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, డి.హెచ్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం పాల్గొన్నారు.

## ఝరాసంగం ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ





**జహీరాబాద్ నీలగిరి వార్త 06:**
ఝరసంఘం కేంద్రములో గల ప్రభుత్వ ఆసుపత్రిని శాసన సభ్యులు కోనింటీ మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో గల రిజిస్టర్ ని తనిఖీ చేసి సిబ్బంది అటెండ్స్ తనిఖీ చేశారు. డాక్టర్‌ని పిలిచి ఆసుపత్రిలో రోగుల సంఖ్య వలకి చేస్తున్న ట్రీట్మెంట్స్, మెడిసిన్ సప్లై గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసవ్యకార్యన్ని కలిగించకుండా, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. సిబ్బంది విధుల్లో క్రమం తప్పకుండ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్, బి అర్ ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి జడ్పీ సీఈవో డి శిరీష



**మునగాల,ప్రతినిధినీలగిరి వార్త:నవంబర్ 06**
మునగాల:మండలప్రత్యేక అధికారి శిరీష,మండలంలోని బరాకత్ గూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులందరూ సన్న రకాల వడ్లను ప్రభుత్వము ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధరతో పాటుగా ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనస్ ని కూడా పొందాలని సూచించారు. మండల వ్యాప్తంగా 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని అందులో ఏడు కేంద్రాలలో ఆకు పాముల,బరాకత గూడెం, మునగాల,విజయరాఘవపురం, గణపవరం, నేలమర్రి, నరసింహుల గూడెం,గ్రామాలలోని కేంద్రాలలో సన్న వడ్లను కొనుగోలు చేస్తారని తాడ్వాయి స్టేజ్ దగ్గర గల కొనుగోలు కేంద్రంలో దొడ్డు రకం వడ్లను మాత్రమే కొనుగోలు చేస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీనదయల్, మండలవ్యవసాయఅధికారి బి రాజు, ఏపీఓ శైలజ, సహకార సంఘం సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాదంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు



**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 06**
మునగాలమండలకేంద్రంశివారులో గల శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయం ఆవరణలోని అన్నదాన వితరణ కేంద్రంలో బుధవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 170మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి తెలిపారు. ఈ అన్నదాన్లాకి మండలంలోని మునగాల గ్రామానికి చెందిన గాయం సత్యనారాయణరెడ్డి - పద్మ దంపతులు, కడారు కాంతయ్య -పద్మ దంపతులు, సూర్యాపేట పట్టణానికి చెందిన రంజాన్బీ, బరాఖతూడెం గ్రామానికి చెందిన కందిబండ సుశీలమ్మ కుమారుడు లక్ష్మన్రావు - అన్నపూర్ణ దంపతులు సహాకరించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు పెంటకొట్టు సురేష్, కొమ్ము ఈదారావు,వల్లోజు వెంకన్న,తో పాటు దాతలు గాయం సత్యనారాయణరెడ్డి, కడారు కాంతయ్య, కందిబండ లక్ష్మణవు పలువురు అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వే ప్రారంభించిన ఎమ్మెల్యే





**జహీరాబాద్ నీలగిరి వార్త 06:**
ఝరసంఘం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్నికి శాసనసభ్యుల కోనింటి మాణిక్ రావు గారు ముఖ్య అతిథి గా హరై ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే, సి డి సి చైర్మన్, స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ, ఎమ్మార్వో లను సర్వే నిర్వహించేందుకు ఏ విధమైన చర్యలను చేపడ్తున్నరో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులను సహకారం తో కుటుంబసభ్యుల వివరాలను యజమాని ద్వారా ఇచ్చిన సమాచారం తో సమగ్ర సర్వే నిర్వహించాలని అన్నారు. సమగ్ర సర్వే చేసిన అనంతరం ఆన్లైన్‌లో నమోదు చేసే ముందు వివిధ ఆన్లైన్ల సెంటర్లకి ఇచ్చి తప్పులతడకగా చేయకుండా చూసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, అధికారులకు సూచించారు. గతంలో ప్రజా పరిపాలనలో ఇలాంటి సమస్యలే తలెత్తయన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను గోప్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా సిడిసి చైర్మెన్ శివకుమార్, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్, మండల మాజి సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీ లు, గ్రామాల వార్డ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో రోడ్డుకు మరమ్మత్తులు





**జహీరాబాద్ నీలగిరి వార్త 06:**
జహీరాబాద్ మండలం బుచ్చనెల్లి గ్రామం రోడ్డుపై ఏర్పడిన గుంతలను అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు శ్రీనివాస్ తన సొంత డబ్బులతో ఊరు రోడ్డు పాడవడంతో మట్టిపోసి చదును చేయించారు. 65వ జాతీయ రహదారి నుంచి బూచినెల్లి గ్రామం వరకు గల పంచాయతీరాజ్ రోడ్డు అధ్వానంగా తయారైంది. రోడ్డు దెబ్బతినడంతో ప్రజలు నరకం చూస్తున్నారు. మర మ్మతుల కోసం గ్రామస్తులు అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. గత ప్రభుత్వ హయాంలో 5 రోడ్డు మరమ్మతులకు రూ.2 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయి. ప్రభుత్వం మారడంతో నిధు లు రద్దు అయ్యాయి. రోడ్డంతా గుంతలమయంగా ఉండటంతో తరుచూ ప్రజలు ప్రమాదాలబారిన పడుతున్నారు. నవంబర్ నెలలో మండలంలోని హెూతి(బి) గ్రామానికి చెందిన ఆటో బూచినెల్లికి వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలిసి చలించిన శ్రీనివాస్ సొంత డబ్బులతో మట్టిని పోయించి రోడ్డుకు మరమ్మతులు చేయించారు.

## పోషకాహార సహిత వ్యవసాయం ఎక్కువ విస్తరణ చేయాలి

**- డా. విజయ ఖాదర్, రిటైర్డ్ డీన్, ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ**





**జహీరాబాద్ నీలగిరి వార్త 06:**
డెక్కన్ డెవలప్మెంట్ సొసైటి అనుసంధాన అఖిల భారత చిరుధాన్యాల చెల్లండ్ల సమాఖ్య వారు నాలుగవ జాతీయ సదస్సు రెండవ రోజు బుధవారం డిడియస్-కెవికె ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. గత రోజు జరిగిన చర్చలను ముందుగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న డా. విజయ ఖాదర్, రిటైర్డ్ డీన్, ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ మాట్లాడుతూ "గత కొద్ది దశాబ్దాలుగా మన దేశం లో ఆహార భద్రత మెరుగు పడింది, కానీ పోషకాహార లోపాలు పెరిగిపోయాయి అన్నారు. ఇంత ముందు రకరకాల తిండి తినేవారు. ఇంత ముందు చిరుధాన్యాలు తినే జనం ఇప్పుడు చాలా వరకు పాలిష్ బియ్యంకు జనాలు అలవాటు అయ్యారని అన్నారు. పోషకాహార సహిత వ్యవసాయం ఎక్కువ విస్తరణ చేయాలని కోరారు. ఒక మనిషి తినే ప్లేట్ లో కనీసం 5-6 రకాల తిండ్లు మరియు ఎన్నో రకాల పోషకాలు కనిపించాలని సూచించారు. అందుకొరకు రకరకాల పంటలను పండించాలని, వారి కోసం ప్రభుత్వం మరియు మన లాంటి సంస్థలు సహాయం చేయాలని కోరారు. చిరుధాన్యాల తగ్గుదల కారణాలు మరియు వాటి సంరక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యలపై నెట్వర్క్‌లో సంస్థలు చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు, మార్కెట్ వాతా వరణంలో మార్పులు రావాలని సభ్యులు కోరారు. చిరు ధాన్యాలు పై వచ్చిన కొత్త హుషారును మనం కేవలం చిరుధాన్యాలను పట్టణంలో డబ్బులున్న వాళ్ళ కోసమే కాదు, వెనకబడిన వర్గాలకు, పిల్లలకు అందజేయాలి అన్నారు. త్వరలోనే ఒక డిక్లరేషన్ తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించుకున్నారు. అనంతరం చిరుధాన్యాల భోజనంతో సమావేశం ముగించుకున్నారు.

## ప్రారంభమైన కులగనన, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే

**ముఖ్య అతిధులుగా హాజరైన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి**

**మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్**



**జహీరాబాద్ నీలగిరి వార్త 06:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనణ, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ మండలం కోత్తూరు (బి) గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ తో కలిసి సర్వేను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే కు ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ సర్వే తో రాష్ట్ర ప్రజలందరి ఆర్థిక స్థితిగతుల అంచనాతో పాటు అన్ని విధాల లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జహీరాబాద్ మండల ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు జమిలాల్లోద్దిన్, గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, తాజా మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు హాజరయ్యారు.



## వివాహానికి ఆర్థిక సాయం చేసిన (మాజీ) సర్పంచ్: సురేందర్ గౌడ్



**నీలగిరి దినపత్రిక జిన్నారం**
మాదారం డా,, బి.ఆర్. అంబేద్కర్ కాలనీ నివాసులు బోడపట్ల ఈశ్వరయ్య ద్వితీయ కుమారుడు నరేష్ వివాహానికి అక్షరాల 20000/- ఆర్థిక సహాయం చేసినారు. కృతజ్ఞతలు తెలియజేసిన ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో:యల్. మహేందర్ గౌడ్,బి. సురేష్,వై.కృష్ణ కాసాల సోలి పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో వెలిసిన శ్రీ వీరభద్రస్వామి హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం బుధవారం రోజున జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ దేవదాయ శాఖ ధర్మదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 4 మాసములకు ఆలయ హుండీలు విప్పగా నోట్లు 5,05,083/-మరియు నాణెములు 33132/- మొత్తము రూపాయలు 5,38,215/- ఆదాయము వచ్చినవి. 28 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినవి.113 గ్రాముల మిశ్రమ బంగారం 14 కేజీల వెండి వచ్చినది తెలిపారు. ఈ కార్యక్రమం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ ఈవో పి కిషన్ రావుపిడిశెట్టి కనకయ్య వై శ్రీనివాస్ పూదర రవీందర్ గౌడ్ లక్ష్మణ్ నాయక్, మంగ రామచంద్రం , మాడిశెట్టి కుమారస్వామి, శ్రీ సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు ములకనూర్ పోలీసులు పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం అవార్డులను అందుకున్న యల్. సురేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ మాదారం గ్రామ పంచాయతీ

**నీలగిరి ,జిన్నారం**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన (మాజీ) సర్పంచ్: యల్. సురేందర్ గౌడ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, ప్రభుత్వ పాఠశాలలో పేద, నిరుపేద కుటుంబాలకు సంబంధించిన పిల్లలు మాత్రమే చదువుకునేందుకు వస్తారని తన స్వంత నిధులతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులు కల్పించి, విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని, పాఠశాలకు సంపూర్ణ సహకారాన్ని అందించిన వ్యక్తి సురేందర్ గౌడ్. పెళ్లిలకు పూస్తె మెట్టెలు ఇప్పించడం, పేదవారికి ఆర్థిక సహాయం చేయడం కుల,మతాలకు అతీతంగా అందరిని సమానంగా చూడడం. దేవాలయాలు,చర్చిలు, మసీదులు,యువజన సంఘాల భవనాలు నిర్మించుకుంటామని వస్తే వారికి విరాళాలు ఇవ్వడం. తనకు తోచిన సహాయం చేయడం. ఆసుపత్రిలో అనారోగ్యల కారణాలవల్ల ఉంటే వెళ్లి పరామర్శించడం. పరిస్థితులను బట్టి వారికి కావలసిన సహాయం చేయడం. వివిధ గ్రామాల వారు సహాయం కోసం వస్తే విరాళాలు ఇవ్వడం, తోచిన సహాయం చేయడం. గ్రామాల్లో నీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అడిగి తెలుసుకోవడం. వెంటనే పరిష్కరించడం.వీధి దీపాలు ఎప్పటికప్పుడు వేయించడం. సీసీ రోడ్లు నిర్మించడం. అండర్ డ్రైనేజీ పనులు చేయించడం. అనారోగ్య పరిస్థితుల వల్ల గాని అకారణంగా గాని మరణిస్తే వారి కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం. మాదారంలో మార్కెట్ ఏర్పాటు చేసి వివిధ సరుకులు, కూరగాయలు అమ్మడానికి వచ్చిన వారికి భోజనాలు పెట్టించడం. కొత్త కొత్తగా వ్యాపారం బాగా జరగకపోతే వారికి ఆర్థిక సహాయం చేయడం వల్ల ఈరోజు మార్కెట్ విజయవంతంగా కొనసాగుతుంది. భవిష్యత్తులో ఇంకా పెద్ద పెద్ద పదవులు అనుభవించాలని ఇన్ని సామాజిక, ఆర్థిక కార్యక్రమాలు చేపడుతున్న (మాజీ) సర్పంచ్:యల్. సురేందర్ గౌడ్ గారిని శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు: నాట్య విజ్ఞాన్ డా,,కళా అశోక్ నక్క వీరి సేవలను గుర్తించి త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాదులో వారికి మాజీ రాష్ట్రపతి ప్రముఖ శాస్త్రవేత్త డా,, ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతిని పురస్కరించుకొని జాతీయస్థాయి డా,, ఏపీజే అబ్దుల్ కలాం ఐకాన్ అవార్డు 2024 ను ప్రదానం చేయడం జరిగింది.

సామాజిక సేవ కార్యక్రమాలు ఉద్యమాలు చేపడుతున్నందున మా సేవలను గుర్తించి ఈ అవార్డులను ఇవ్వడం మా గ్రామానికి మంచి పేరు సాధించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. అన్నారు, వీరిఇరువురికి మాదారం గ్రామ యువజన సంఘాల తరఫున, గ్రామ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామనీ యువజన సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు అన్నారు. ఇలాంటి అవార్డులను ముందు ముందు మరెన్నో అందుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో: మంత్రి శంకర్ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ (మాజీ) జిల్లా నిర్మాణ కార్యదర్శి సంగారెడ్డి, ఎస్.విజయ్ గౌడ్ పటన్ చేరువు అసెంబ్లీ, జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, అరబ్ గూడెం రాజు (మాజీ) అధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మాదారం, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు: జి.గణేష్, కోర్వల్లి జీతయ్య, నల్తూరి నర్సింలు, చీర్ల పాండు, నర్సింలు ఆరేందర్ గౌడ్, మహేందర్ గౌడ్,%బ% చెరుకుల రమేష్, బోడపట్ల నాగేంద్రబాబు మరియు గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటిది సోషల్ మీడియా విభాగం

**టీపిసిసి రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి**

**నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ . ఆధ్వర్యంలో నియోజకవర్గ సోషల్ మీడియా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగాచామల రఘుపతి రెడ్డి. పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా వెన్నుముక లాంటిదని అన్నారు.అంతేకాకుండా కష్ట పడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అబివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసే విధంగా విస్తృతంగ సోషల్ మీడియా లో ప్రచారం చేయాలని అన్నారు.అదేవిధంగా సోషల్ మీడియా లో పనిచేసే వారికి పార్టీలో ప్రభుత్వంలో భవిష్యత్ లో వారికి స్థాయిని బట్టి సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్,కో కో ఆర్డినేటర్ సిద్ధునూరి యాదగిరి,టౌన్ కో ఆర్డినేటర్ విజయ్ మండల కో ఆర్డినేటర్లు సిద్దయ్య ,నందు,శ్రీకాంత్, నరేందర్ భరత్,వెంకట్, తులసీదాస్, అశ్రఫ్ అలి, మహేందర్ గ్రామ కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సాయి మెడికల్ హాల్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ బి బ్లాకుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి గణేష్ మెడికల్ , జనరల్ స్టోర్‌ను శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ %డ% మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన పెద్దలు మెడికల్ షాప్ యాజమాన్యం, సీనియర్ ఆర్ఎంపీ డాక్టర్ రమేష్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్‌హానాయకులు ఎన్ రూపా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సుభాష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్‌లోని సప్తగిరి కాలనీలో సమగ్ర కుల గణన కార్యక్రమం

**పాల్గొన్న పి ఏ సి చైర్మన్ గాంధీ**



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి జరుగనున్న సమగ్ర కులగణన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో వివేకానంద నగర్ లోని సప్తగిరి కాలనీ లో గల పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఇంటికి డీసీ కృష్ణయ్య జి హెచ్ ఎం సి అధికారులు స్టిక్కర్ అంటించడం జరిగినది.ఈ సందర్భంగా పి ఏ సి చైర్ గాంధీ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన చేపట్టడం జరిగినది అని, చాలా గొప్ప విషయం అని, ఎన్నో ఏండ్ల కళ నెటీతో నెరవేరునని , సమగ్ర కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ సమగ్ర కులగణన ద్వారా బడుగు బలహీన వర్గాలకు, వెనుకబడిన తరగతుల కులాల జాబితాను సిద్ధం చేసి అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా మంచి నిర్ణయం తీసుకోవడం జరిగినది అని , శుభపరిణామం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అధికారులు ఖచ్చితత్వం తో కూడిన సర్వే నిర్వహించాలని, ఎక్కడ ఏ పొరపాటు జరుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు.ప్రజలు కూడా కులగణన కోసం వచ్చిన అధికారులకు పూర్తిగా సహకరించాలని ,నిజాలు మాత్రమే చెప్పాలని అప్పుడే సరైన కుల జాబితా రూపొందుతుంది అని ,ప్రతి ఒక్కరు కులగణన కార్యక్రమంలో పాల్గొని పూర్తి వివరాలు అందించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

# సదరం సర్టిఫికెట్ల జారీలో అవినీతికి తావు లేదు

**కొన్ని సంఘాల నేతలు డిపిఎం కంప్యూటర్ ఆపరేటర్ల పై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరం**

**భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లాలో వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీలో డిపిఎం నర్సింహులు గారు మరియు కంప్యూటర్ ఆపరేటర్ వెంకటయ్య సంతోష్ గార్లు అవినీతికి పాల్పడుతున్నట్లు కొందరు నేతలు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని కావాలనే కొన్ని సంఘాల నేతలు వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వికారాబాద్ జిల్లాలో సదరం సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి అవినితికీ తావు లేకుండా నిబద్ధత గా పని చేస్తూన్న అధికారులపై కొన్ని సంఘాల నేతలు అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరమని వికారాబాద్ జిల్లాలో అర్హులైన వికలాంగులందరికీ సకాలంలో సదరం సర్టిఫికెట్లన పంపిణీ చేస్తూ ఎలాంటి అవినీతికి అవకాశం ఇవ్వకుండా నిజాయితీగా తమ విధులను నిర్వర్తిస్తున్న ఉద్యోగస్తులపై కొన్ని సంఘాల నేతలు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ నిబద్ధతగా పనిచేస్తున్న అధికారులను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని అదేవిధంగా ఈ యొక్క సర్టిఫికెట్లు తాండూర్ బోర్డు వారే పంపిణీ చేస్తుర్రు వికారాబాద్ బోర్డ్ వికారాబాద్ వాళ్లే పంపిణీ చేస్తారు తక్షణమే సదరం అధికారులపై తప్పుడు ఆరోపణలు చేసిన నేతలు వెంటనే క్షమాపణ చెప్పాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం పరిగి మండల్ అధ్యక్షులు చేద్రయ్య దోమ మండల్ అధ్యక్షులు చుక్కయ్య మురహరి చారి గణేష్ బంది రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటిది సోషల్ మీడియా విభాగం

**టీపిసిసి రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి**

**నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ . ఆధ్వర్యంలో నియోజకవర్గ సోషల్ మీడియా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగాచామల రఘుపతి రెడ్డి. పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా వెన్నుముక లాంటిదని అన్నారు.అంతేకాకుండా కష్ట పడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని అన్నారు.ప్రభుత్వం అబివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసే విధంగా విస్తృతంగ సోషల్ మీడియా లో ప్రచారం చేయాలని అన్నారు.అదేవిధంగా సోషల్ మీడియా లో పనిచేసే వారికి పార్టీలో ప్రభుత్వంలో భవిష్యత్ లో వారికి స్థాయిని బట్టి సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్,కో కో ఆర్డినేటర్ సిద్ధునూరి యాదగిరి,టౌన్ కో ఆర్డినేటర్ విజయ్ మండల కో ఆర్డినేటర్లు సిద్దయ్య ,నందు,శ్రీకాంత్, నరేందర్ భరత్,వెంకట్,తులసీదాస్,అశ్రఫ్ అలి, మహేందర్ గ్రామ కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిసి రిజర్వేషన్ల కోసమే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు

**6 నుండి ఇంటింటి కుటుంబ సర్వే**

**ఇంటింటికి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి**

**కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వొస్తే బీసీ కులగనన లో భాగంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిపించి జనాభ నిష్పతి ప్రకారం బీసీ రిజర్వేషన్ లు కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఈనెల 6నుంచి ఇంటింటి కుటుంబ సర్వే జరిపించి నెల రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరిందని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. బుధవారం మీనేపల్లి శివప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మన గ్రామాల్లోకి ఇంటింటి కుటుంబ సర్వే చేయడానికి ఎన్యూమారేటర్ అధికారులు వస్తారనీ, వారు మనగూర్చి వొస్తున్నారు కావున వారికి మనము సహాకరిచి ఆధార్,రేషన్, పట్టాదార్ పాస్ బుక్, ఇతర మనదగ్గర ఉన్నవి చెప్పాలని ఆయన పేర్కొన్నారు. మనగ్రామంలో ఎవరైనా వేరే ప్రాంతంలో ఉంటే సమాచారం ఇచ్చి పిలిపించాలని కోరారు. బీసీ కులగననకు రాజకీయలకు అతీతంగా సహకరించాలని, బీసీల కులగనన వలన విద్య ఉపాధి వైద్యం రాజకీయ సామాజిక ఎన్నో ఉపాధి అవకాశాలు పొందుతారనీ ఆయన అన్నారు. గ్రామాల్లో ఉండే కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ , యాదగిరి , వెంకట్ , దర్శన్ తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర కులగణన కార్యక్రమంలో పాల్గొన్న పిఏసి చైర్మన్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి జరుగనున్న సమగ్ర కులగణన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఇంటికి స్టిక్కర్ అంటించడం కార్యక్రమంలో డీసీ మోహన్ రెడ్డి జి హెచ్ ఎం సి అధికారులతో కలిసి పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన చేపట్టడం జరిగినది అని, చాలా గొప్ప విషయం అని, ఎన్నో ఏండ్ల కళ నెటీతో నెరవేరునని , సమగ్ర కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ సమగ్ర కులగణన ద్వారా బడుగు బలహీన వర్గాలకు, వెనుకబడిన తరగతుల కులాల జాబితాను సిద్ధం చేసి అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా మంచి నిర్ణయం తీసుకోవడం జరిగినది అని , శుభపరిణామం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అధికారులు ఖచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహించాలని, ఎక్కడ ఏ పొరపాటు జరుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు.ప్రజలు కూడా కులగణన కోసం వచ్చిన అధికారులకు పూర్తిగా సహకరించాలని ,నిజాలు మాత్రమే చెప్పాలని అప్పుడే సరైన కుల జాబితా రూపొందుతుంది అని ,ప్రతి ఒక్కరు కులగణన కార్యక్రమంలో పాల్గొని పూర్తి వివరాలు అందించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి, నాయకులు, రఘునాథ్ రెడ్డి,ప్రసాద్, అక్బర్ ఖాన్ , ఎల్లమ్మయ్య, బాలకృష్ణ చౌదరి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ చిగుల్లపల్లి మంజుల రమేష్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అంకిత భావంతో ఉందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుల్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి తో కలిసి స్థానిక అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని చైర్ పర్సన్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పత్తి పంటలో 8 శాతం తేమ ఉంటే ప్రభుత్వం రూ.7521 మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుల్లపల్లి రమేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఎర్రవల్లి జాఫర్, సర్వరాజ్, ఎన్నెపల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ సెక్రెటరీ ముక్రమ్, మార్కెట్ సూపర్వైజర్ సాయి, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

చేవెళ్ల మండలం, మొయినాబాద్ మండలం లోని పలు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా ఏర్పాటు చేసిన షాపులు ప్రారంభించి వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన లిచేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ వీరితోపాటు పాల్గొన్న మొయినాబాద్ మండల అధ్యక్షులు మామయ్య , సీనియర్ నాయకులు బిక్షపతి , చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజా ఆగి రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు ,హిమాయత్ నగర్ గ్రామ అధ్యక్షులు, విజయ్ , గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితర నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు......

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఎనిమరేటర్ గౌరారం గోపాల్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

టేకుల గడ్డ తండా గ్రామ పంచాయతీలో నేటి నుంచే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చేపట్టిన ఎన్మరైటర్ గౌరారం గోపాల్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 30 లోపు ఈ సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 80 వేల మంది ఎన్యుమరేటర్లు ఈ కులగణన సర్వేలో పాల్గొనబోతున్నారు.ప్రతీ రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొనబోతున్నారు. సర్వే నిర్వహణకు కావలసిన సమాచారాన్ని ఇంటి యజమాని శంకర్ నాయక్ ద్వారా సమాచారం సేకరించారు. తండా పరిధిలో 100 ఇండ్లను ఒక్కొక్క ఎన్యుమ రైటర్ సర్వే చేయవలసి ఉందని అన్నారు. నవంబర్ 6 నుండి 8 వరకు కుటుంబాల సర్వే, .నవంబర్ 8 నుండి 31 వరకు కుటుంబాల పూర్తి సమాచారాన్ని సేకరిస్తామని తెలియజేశారు.సర్వే మొత్తం మూడు వారాలు కొనసాగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పాలనధికారి శ్రీనివాస్ స్ మాజీ సర్పంచ్ శంకర్ సఫాయి కార్మికులు సేవియా నాయక్ మేఘ్య నాయక్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కును అందజేసిన మార్త అనిత



మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 7

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఎల్ ఓ సి చెక్కును అందజేయడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో బుధవారం బెల్లంకొండ నరసయ్య భార్య బెల్లంకొండ ఉపేంద్ర అనారోగ్యం చెందడం జరిగినది ఇట్టి విషయాన్ని మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లాడు వెంటనే స్పందించిన మంత్రి 250000 రూపాయలను మంజూరు చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచన మేరకు మాజీ ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎల్ ఓ సి చెక్కును బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ తరపున మరియు బాధ్యత కుటుంబ సభ్యుల తరపున గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము ఈ కార్యక్రమంలో మండల ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ సుల్తాన్ నరేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కసనబోయిన లింగమూర్తి మాలరపు కాశయ్య సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## చెవిటి వెంకన్న యాదవ్‌కు ఘనంగా సన్మానం



మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 7

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో చెవిటి వెంకన్న యాదవ్ కు ఘన సన్మానం జరిగింది మండల కేంద్రం మద్దిరాల పరిధిలోని గుమ్మడి వెల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా నియమితులైన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ను మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి వెంకన్న కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చింతల వెంకటేశ్వర్లు కన్నా మల్లయ్య మురారి భాస్కర్ గణేష్ ప్రసాద్ బొబ్బిలి రవి ఆశయ్య భాగ్యరాజు శ్రీను మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలి

**అన్ని రకాల ధాన్యముకు ప్రకటించిన 500 రూపాయలు బోనస్ ఇవ్వాలి**

**రాష్ట్ర ప్రభుత్వం అట్టసంఘ ప్రారంభించిన ఐకెపి సెంటర్లు ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 6

మునగాల: మండల పరిధిలోనికలకోవ గ్రామంలో సిపిఎం పార్టీశాఖమహాసభలు సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీజిల్లా కార్యదర్శి మల్లూరు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ,ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అట్టాసంగా ప్రారంభించిన ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడమే తప్ప ధాన్యం కొనుగోలను ప్రారంభించలేదని ఇప్పటికే రైతులు పండించిన పంట చేతికి వచ్చిన పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని సెంటర్లలో ధాన్యం ఆరబోసి ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సన్న వడ్ల కు మాత్రమే వస్తానని చెప్పటం సరైనది కాదని అన్ని రకాల వడ్లకు ధాన్యముకు ప్రకటించిన విధంగానే బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చి ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అమ్ముతున్నారనిఅన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పాలనలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చారు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచారని కార్మికుల పై పని భారం పెంచేందుకు పెంచు తున్నారని అన్నారు.భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు,ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, ఎస్కే సైదా, జె విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, స్టాలిన్ రెడ్డి, బోళ్ల కృష్ణారెడ్డి,వెంకట కోటమ్మ, వెంకటాద్రి, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, అనంతు గురవయ్య, అనంతరం గ్రామ కన్వీనర్ సురభి వెంకటనారాయణ,నూతన గ్రామ శాఖ కార్యదర్శిలుగా కాసాని ముత్తయ్య, మండవ శాంతి, పడిసిరి నరసింహారావు,కుంభజడ వెంకటకోటమ్మ. ఎన్నుకోవడం కోడం జరిగినది.

## కులగణన చేయటం చారిత్రాత్మక నిర్ణయం

**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షణీయం**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసేలా కులగణన ప్రక్రియను చేపట్టడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకై ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ చొరవతో, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కుల గణన ప్రక్రియను చేపట్టి బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం బీసీ డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయటాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఏఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 52 శాతం ఉన్న వెనుకబడిన వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాణించేలా కులగణన నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ నాయకత్వంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించడం తధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, ఎడ్లవీరమల్లు గంగా భవాని,శ్రీ విద్య జ్యోతి కరుణాకర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల రమేష్ నాయుడు, నేరేళ్లమధు, ఫారూఖ్, బంటు చొక్కయ్య గౌడ్, యాట ఉపేందర్, ధర్మా, కరుణాకర్ రెడ్డి, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాను

**వాలీబాల్ ఆట ద్వారానే ఉద్యోగం సాధించాను**

**జాతీయ వాలీబాల్ ప్లేయర్, కానిస్టేబుల్ ప్రవీణ్**






నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

వాలిబాల్ ఆట ద్వారానే తాను కానిస్టేబుల్ ఉద్యోగం సాధించానని, వాలిబాల్ తన జీవితం, తన ఆనందమని జాతీయ వాలిబాల్ క్రీడాకారులు, కానిస్టేబుల్ ప్రవీణ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జూనియర్ కాలేజి నందు బుధవారం నాడు వాలిబాల్ ఫౌండేషన్ అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా స్థాయి టోర్నమెంట్ ను స్థానిక కౌన్సిలర్ తహెర్ పాషా తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో వున్న నైపుణ్యం వెలికితీసి వారిని జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి తాను వాలిబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో వాలిబాల్ ఆటలు నిర్వహిస్తానని అన్నారు. తన తల్లిదండ్రులు యడవెల్లి వెంకటేశ్వర్లు, పద్మలు తనకు అండగా నిలుస్తూ తాను నిర్వహించే టోర్నమెంట్ లకు ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తహెర్ పాషా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రవీణ్ కు అభినందనలు తెలిపారు. తన లక్ష్య సాధనలో విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అజం బాబా, పిడి మల్లేషం,కౌన్సిలర్ బత్తుల జాని, విశ్వజ్ఞచారి, సీతారాం రెడ్డి, శ్రీనివాసులు, గడ్డం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల అన్నప్రసాదాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 38వ అయ్యప్ప స్వామి మాలధారణ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనా వద్ద బాలు నాయక్ ప్రారంభించారు. బుధవారం దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యేను దేవాలయ ట్రస్ట్ కమిటీ ఆహ్వానించి వేద బ్రాహ్మణులచే స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం దినదిన అభివృద్ధి జరుగుతుందని నలగొండ జిల్లాలోని ఇంత పెద్ద గొప్ప దేవాలయం దేవరకొండలో ఉండడం దేవరకొండ ప్రజానీకం చేసుకున్న పుణ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, దేవాలయ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి అధ్యక్షులు పెండెం కార్ ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్ కోశాధికారి చిలువేరు శ్రీనివాసులు చేరుపెల్లి యల్లయ్య జయలక్ష్మి మాధవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు శిరందాస్ కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ జయ ప్రకాష్, మాజీ సర్పంచ్ ముచర్ల గిరి,నాయకులు ఎల్లయ్య,యువ నాయకులు సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే



**డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించిన ఎమ్మెల్యే**

**సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ శివారులో గల డబుల్ బెడ్ రూమ్ గృహవాసుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక దేవరకొండ ఎమ్మెల్యే ను మంగళవారం క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించటం కోసం అధికారులతో సమావేశమైతాని ఆయన గృహవాసులకు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం విద్యుత్తు ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులతో డబుల్ బెడ్ రూమ్ గృహాలను సందర్శిం చారు. విద్యుత్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడుతూ డబల్ బెడ్రూంలో నెలకొన్న సమస్యలను ఆదివారం లోగా పరిష్కరించాలని జటిలమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజి ఎంపీపీ జాని యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, కౌన్సిలర్ జయ ప్రకాష్,యువజన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి సర్పంచ్ ముచ్చర్ల గిరి,యువ నాయకులు సుభాష్ నాయక్,పిడిరాజు కుమార్, ఈ ఈ హుస్సేన్, డి ఈ విద్యాసాగర్, విద్యుత్తు శాఖ ఏడి సైదులు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ నాగేష్, మున్సిపల్ ఏఈ రాజు, పి ఆర్ ఏ ఈ శంకర్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ , వివేక్ పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆకాశ దీపోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని ఆకాశదీప మహోత్సవాన్ని అత్యంత వైభవంగా బుధవారం సాయంత్రం దేవాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత మాట్లాడుతూ కార్తీక మాసంలో దేవాలయాలను సందర్శించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు. కార్తీక మాసం ఆకాశదీపం వెలిగించిన వారికి పుణ్యప్రదం కలుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆకాశ దీప కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కోశాధికారి చేరుపల్లి యల్లయ్య జయలక్ష్మి, మాకం చంద్రమౌళి ,ముశిని అంజన్, పున్నవెంకటేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**వృద్ధులకు భోజనం అందజేత**



దేవరకొండ నీలగిరి వార్త

కీర్తిశేషులు కర్నాటి రమేష్ కుమారుడు కర్నాటి శశికాంత్ పుత్రిక కర్నాటి ప్రణీష జన్మదిన పురస్కరించుకొని స్థానిక మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్నం భోజనాన్ని బుధవారం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల పుట్టినరోజులు వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. చిన్నారులకు చిన్నతనం నుండే సేవ దాన గుణాలను నేర్పించాలని వారు తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం క్షమించిన దానం మరొకటి ఉండదని అందరికీ అన్నం చేరువ కావాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృధా ఆశ్రమ మేనేజర్ పగిడిమర్రి జానకి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుడు సోమపంగు నాగరాజుకు డాక్టరేట్ ప్రకటించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం




మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 06

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు సోమపంగు నాగరాజు అలియాస్ (నాగేంద్రబాబు) కు ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో,పబ్లిక్ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకుల ఉద్యోగిపై వృత్తి పరమైన ఒత్తిడి ప్రభావం పనితీరు – ఎంపిక యొక్క తులనాత్మక అధ్యయనం. అనే అంశంపై,సీనియర్ ప్రొఫెసర్ . శ్రీరాములు పర్యవేక్షణలో పి ఎచ్ డి థీసిస్ సమర్పించినందుకు గానులి డాక్టరేట్ ప్రకటిస్తున్నట్టు ఓయు ఒక ప్రకటన విడుదల చేసింది. సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన నాగరాజు చిన్నతనం నుంచి విద్యార్థి, సమాజిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అడుగుపెట్టి, 2009 జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం జరిగింది. అంతేకాక ఉస్మానియా వేదికగా జరిగిన అనేక విద్యార్థి, సామాజిక ఉద్యమాలలో చురుకుగా, పాల్గొన్నారు. పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్ల కోసం రాష్ట్రం లో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడం జరిగింది.. వైఎస్ షర్మిల స్థాపించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేసిన నాగరాజు. టి. ఎస్.పి.ఎస్సి,పేపర్ లీకేజీ , విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై రాజులేని పోరాటం చేశారు నాగరాజు ఎప్పుడు తను చదువును నిర్లక్ష్యం చేయలేదు ఉద్యమాలతో పాటు తన చదువును సమన్వయ పరచుకుంటూ ఈ రోజు డాక్టరేట్ డిగ్రీ సాధించటం గొప్ప విషయంగా తోటి విద్యార్థులు కొనియడుతున్నారు. నాగరాజు కు డాక్టర్ డిగ్రీ రావడం పట్ల పలువురు ప్రొఫెసర్లు విద్యార్థి నాయకులు, స్నేహితులు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# పెవిలియన్ గ్రౌండ్ లో లయన్స్ క్లబ్ స్క్రీనింగ్ క్యాంప్

### ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ




**ఖమ్మం, నీలగిరి వార్త, నవంబర్ 6:**
ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్ లో వ్యాహాలికి వచ్చిన వారికి ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 176 మందికి షుగర్, బిపి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారికి షుగర్, బీపీలపై అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఆరోగ్య విషయాలపై తీసుకోవల్సిన జాగ్రత్తలను, తగు సూచనలు చేశారు. ముఖ్యంగా వయస్సుపైబడిన వారు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. షుగర్ వ్యాధితో బాధపడేవారు సమయానికి మితంగా ఆహారం తీసుకోవాలని, వాడవలసిన మందులను తప్పనిసరిగా ఆయా సమయాలలో వాడాలని, బీపీ ఉన్నవారు ఎలాంటి ఆవేశాలకు లోను కావద్దని, ఎంతటి జఠిలమైన సమస్యలు ఎదురైనప్పటికీ తేలికగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ కోఆర్డినేటర్ పిసి రావు, లయన్ గోవర్ధనరావు, విశ్వేశ్వరరావు, పాయల నాగేశ్వరరావు మర్రు వెంకన్న, వాకర్స్ క్లబ్ సభ్యులు దామోదరరెడ్డి, సాంబశివరావు, ఎస్ కె సుభాని, ఏపీసి రావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్థులకు శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలి

### పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం అందించాలి

### మల్టీ జోన్ -2, ఐ జి పి వి. సత్యనారాయణ, ఐపీఎస్




**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఐజి కి జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలకడం జరిగింది. పోలీస్ పోలీస్ అధికారులతో ఐజి కి గౌరవవందనం ఇవ్వడం జరిగింది. అనంతరం ఐజిల నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. అనంతరం ఐజి పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి పోలీస్ స్టేషన్ ఫైల్స్ ను పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని అన్నీ కేసుల వివరాలు అడిగి తెలుసుకొని వాటి యొక్క స్థితిగతులపై చర్చించారు. ఇట్టి కార్యక్రమం లో ఐ జి మాట్లాడుతూ ఎటువంటి ఫైల్ పెండింగ్ లో పెట్టరాదని ప్రతి కేసులోని నేరస్థునికి శిక్ష పడేవిదంగా చర్యలు తీసుకోవాలని, ఇన్వెస్టిగేషన్ అధికారి క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేయాలని నేరస్థులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకూడదని తెలియజేశారు. కేసుల ఛేదనలో మంచి ప్రతిభ కనబరుస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకోరవలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే న్యాయం అందించి, జిల్లాలో ప్రజలకు పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకం కలిగించాలని అన్నారు.పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. పోలీస్ శాఖలో అమలు పరుస్తున్న వర్టికల్స్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి ఒక్క పోలీసు సాంకేతికంగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నూతన సాంకేతిక విషయాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటువంటి నేరాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని దానికి అనుగుణంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేయాలని బ్లూ కోల్ట్స్ , పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వారు విజిబుల్ పోలీసింగ్ చేయాలని ప్రతి రోజు పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని, సమస్యలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అవసరమైతే రౌడీ సీట్స్ ఓపెన్ చేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా, సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు,సైబర్ నేరాలు జరగకుండా ప్రజలలో అవగాహన పెంచాలని ఐజిమ తెలియజేయడం జరిగింది.ఐజిర పోలీస్ అధికారులు,సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బందికి కావాల్సిన సదుపాయాలను సమకూర్చాలని,పోలీస్ స్టేషన్ పరిసలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , మోమిన్ పేట్ ఇన్స్పెక్టర్ , నవాబ్ పేట్ ఎస్ఐ , సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# యువతి అదృశ్యం

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 6):**



డ్యూటీ కి వెళ్లున్న అని ఇంట్లో చెప్పి వెళ్ళిపోయిన ఓ యువతి అదృశ్యమైన సంఘటన హయత్ నగర్ పోలీసు స్టేషను పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూర్, రాజీవ్ గృహకల్ప కాలనీలో నివాసముండే టి . అంజనేయులు - వీరమణి దంపతుల కుమార్తె సంధ్యారాణి (23) రామంతపూర్ లోని రామ్ టెక్క్ సాఫ్ట్ వేర్ కంపెనీ లో ఉద్యోగం చేస్తుంది. ఈ నెల 5 న, ఉదయం సుమారు 6 గంటల సమయంలో డ్యూటీ కి వెళ్లుతున్న అని చెప్పి వెళ్లిపోయింది. తిరిగి ఇంటికి రాలేదు. దీంతో తల్లి వీరమణి తెలిసిన వారి వద్ద, కుటుంబ సభ్యుల వద్ద విచారించిన ఫలితం లేకపోవడంతో హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, నవంబర్6:**
ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, దీని వల్ల పథకాలు రద్దు అవుతాయని ఎటువంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పెద్ద తండలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబ వివరాలు సేకరించాలని ఆయన తెలిపారు. సర్వే కు సంబంధించి పక్కాగా షెడ్యూల్ రూపకల్పన చేయాలని, ఏ రోజు ఎక్కడ సర్వే చేపట్టేది ముందుగా సమాచారం ఇవ్వాలని, కావాల్సిన వివరాలు సిద్ధం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు.
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి పథకాలు రద్దు చేయడం జరగదని, ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కోరారు. అనంతరం వరద నష్టపోయిన బాధితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు నష్టపరిహారం అందలేదని, పూర్తిగా నష్టపోయామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,



ఖమ్మం జిల్లాలో దాదాపు 25 వేల కుటుంబాలకు వరదల వల్ల నష్టపోయిన కారణంగా పరిహారం అందించామని, పెద్దతండాలో సైతం 838 కుటుంబాలకు పరిహారం అందిందని తెలిపారు. పరిహారం అందని కుటుంబాలు దరఖాస్తు సమర్పిస్తే, తిరిగి అధికారులచే విచారించి అర్హులకు తప్పనిసరిగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్కరు పరిహారం విషయంలో ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని కలెక్టర్ అన్నారు. జ్యోతి అనే మహిళ తన పశువులు, మేకలు వరదల వల్ల కొట్టుకొనిపోయాయని, వాటికి పరిహారం అందలేదని తెలియజేయగా, విచారించి పరిహారం అందేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కుమార్, ఎన్యూమరేటర్ సాలెహ, అధికారులు, పాల్గొన్నారు.

# వేగంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియ

### స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి నిర్ణయం

### మూడు జర్నలిస్టు సంఘాల ఉమ్మడి సమావేశం తీర్మాణం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్6:**
నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కే పక్రియను మరింత వేగవంతం చేయాలని బుధవారం ఖమ్మం నగరంలో జెడ్పి అతిథిగ్రహంలోజరిగిన స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటీ ,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త సమావేశం నిర్ణయించింది .జర్నలిస్ట్ సోసైటీ చైర్మన్ కనకం సైదులు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు పల్లా కొండల్ రావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా సోసైటీ ద్వారా వీలైనంత తొందరగా అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వడం గురించి,ప్రభుత్వం కేటాయించిన స్థలాన్నికి నగదు జమ అంశంపై చర్చించారు.వీలైనంత త్వరగా అర్హులైన వారికి సభ్యత్వాలను చెల్లించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది సొసైటి పాలకవర్గం,మూడు జర్నలిస్టు



సంఘాలు ఉమ్మడి గా ,ఐక్యంగా కలిసి పనిచేసి జర్నలిస్టుల అకాంక్షను వీలైనంత తొందరగా నేరవేర్చేందుకు క్రియాశీలంగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్బంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడ్తూ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందడమే లక్ష్యంగా మూడు యూనియన్లు సోసైటీకి వెన్నుదన్నుగా నిలబడటం అభినందనీయమని పేర్కొన్నారు ,మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు సొసైటి వెనక నిలబడటం సొసైటికి కొండంత బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సోసైటి డైరెక్టర్లతో పాటు టియుడబ్ల్యుజె (ఐజెయు) ఎలక్ట్రా నిక్ మీడియా అసోసియేన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, టియుడబ్ల్యుజె(టిజెఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సొసైటి సభ్యులు పాల్గొన్నారు .

# గిరిజన హక్కులు కాపాడుకోవడం కోసం పోరాడాలి

### రామావత్ శ్రీరాం నాయక్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 6:**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులకు ప్రమాదం పొంచి ఉన్నదని గిరిజన సంఘం కార్యకర్తలు హక్కులు కాపాడుకోవడం కోసం చురుకైన పాత్ర పోషించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ కోరారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు ఖమ్మం మంచి కంటి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది కార్యకర్తలకు, గిరిజన తెగలు, సాంస్కృతి, సాంప్రదాయాలు, దేశంలో గిరిజన పోరాటాలు, అను అంశంపై ఆయన బోధించారు. గిరిజన సంఘం పోరాట ఫలితంగా దేశంలో, రాష్ట్రంలో అనేక ఫలితాలు సాధించామని, భవిష్యత్తులో రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాపాడుకుంటూ, ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు గిరిజన సంఘం కృషి చేస్తుందని తెలిపారు. శిక్షణ తరగతులకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మా నాయక్ ప్రిన్సిపాల్గా వ్యవహరించి సంఘం- నిర్మాణం



అంశాన్ని బోధించారు. సంఘం కర్తవ్యాలను రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం వివ రించారు. ఈ కార్యక్రమంలో లిరాష్ట్ర నాయకులు వాంకు డోత్ వీరన్న నాయక్, భూక్యా హరినాయక్ బాణోత్ వెంకన్న నాయక్, బాణోతు బాలాజీ, మూడు గన్యా, లిబాణోత్ బన్సీలాల్, బాదావత్ శ్రీనివాస్, భూక్యా కృష్ణానాయక్, భూక్యా నాగేశ్వరరావు, భూక్యా విజయ, అజ్మీర శోభన్ నాయక్, బాణోత్ హరిచంద్, తేజావత్ సీతారాములు, డుంగ్రోత్ శంకర్, బోడ మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం జనగణనతోపాటు సమగ్ర కులగణన చేపట్టాలి

### డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (నవంబర్ 6):**
కేంద్రంలోని బిజెపి పార్టీ 2025లో చేపట్టబోయే జనగణనతో పాటు సమగ్ర కుల గణన చేపట్టాలని అదేవిధంగా దేశ వ్యాప్తంగా ఓబిసి కులాల జనాభా! చట్ట సభలలో బిసి రిజర్వేషన్లు కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్బారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన మరియు సమగ్ర కుటుంబ సర్వే చేయడం యావత్ తెలంగాణ ప్దజలు హర్షించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.కులగణనలో బిసి కులాల ప్రజలు, యువకులు, ఉద్యోగస్తులు,మేధావులు బిసి కుల సంఘాల నాయకులు కుల గణన సర్వేలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సర్వేకు ప్రజలందరు ఎన్యుమిలేటర్లకు సహకరించాలని ఆయన కోరారు.
కులగణన సమగ్ర కుటుంబ సర్వేలో బాగంగా 139 బిసి కులాలకు చెందినప్రజలు ఎక్కడికక్కడ తమ తమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికి వచ్చే ఎన్యుమిలేటర్లకు సమగ్ర కులాల వివరాలు అందజేయాలని కోరారు. కుల జనగణన జరిగితే బిజేపి పార్టీలోని ఆధిపత్య కులాలకు చెందిన నాయకుల గ్లోబల్ ప్రచారాన్ని తిప్పికొట్టి హిందు సమాజ ఐక్యత దెబ్బతినకుండా హిందు ప్రజల ఐక్యత చాటాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఎస్సి,ఎస్టి ప్రజల జనాభా లెక్కలు లెక్కించి వారి స్తానాలకు రిజర్వేషన్లు కెటాయించి వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇస్తుంటే హిందు సమాజం యొక్క ఐక్యత దెబ్బతింటుందని అనడం సిగ్గు చేటని దీనిపైన కేంద్ర,రాష్ట్ర బిజెపి నాయకులు ఆలోచించాలని హితవు పలికారు.అసెంబ్లీ,పార్లమెంటులో ఎస్సి ఎస్టి రిజర్వుడు స్తానాలలో నిలబడిన బిజేపి అభ్యర్దులకు ఓట్లు వేయడం లేదా అని బిజేపి పార్టీ నాయకులను అడిగారు.
తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణకు ఆటంకాలు సృష్టించే ఆధిపత్య కులాల శక్తుల పట్ల బీసీ కులాల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేసి 10 సంవత్సరాలు ఫామ్ హౌస్లో పడుకొన్న రాజకీయ అజ్ఞాతవాసి టిఆర్ ఎస్ ప్రతిపక్ష నేత కేసిఆర్ అని అన్నారు.తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కుటుంబ పాలన నడిపి లక్షల కోట్లు కొల్లగొట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని అన్నారు.



తెలంగాణ సమాజంలో దాదాపుగా 93 శాతం ఉన్న బహుజనులు 65 శాతం పైగా ఉన్న బీసీ కులాల కులగణన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంటే పది సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించకుండా ఫామ్ హౌస్లో మొద్దు నిద్రపోతున్న కేసిఆర్ ప్రతిపక్ష నాయకుడుగా అనర్హుడని అన్నారు.
సమగ్ర కులగణను వ్యతిరేకిస్తున్న బిజెపిని బీసీ కులాల ప్రజలు నిలదీయాలి.2014 కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకముందు దేశవ్యాప్తంగా సమగ్ర కులగణకు డిమాండ్ చేసిన బిజెపి పార్లమెంటులో ఆందోళన చేసింది. అధికారంలోకి వచ్చాక కులగణన కాదు కదా పదిహేను శాతం ఉన్న అగ్రకులాలకు 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కల్పించారు. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించిన బిజెపి. బీసీ కులగణనకు స్థానిక ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు సమర్థిస్తున్నది మరి బిజెపి దేశ వ్యాప్త కులగణను ఎందుకు చేయడం లేదని అన్నారు. రాష్ట్ర బిజెపి నాయకత్వం కేంద్రంలో ఉన్బ బిజెపి పెద్దలను ప్రశ్నించడం లేదని తెలంగాణ ప్రజలు మరియు బీసీ ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. రాష్ట్రంలో బిజెపి బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# సుభాషిని వర్ధంతి సందర్భంగా ఖమ్మం అన్న క్యాంటీన్లో అన్నదానం




**ఖమ్మం(వైరా), నీలగిరి వార్త నవంబర్ 6:**
వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ దివంగత తాళ్ళూరి లక్ష్మీ నారాయణ సతీమణి సుభాషిణి 25వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు తాళ్ళూరి వెంకట కృష్ణ ఆర్థిక సహకారంతో బుధవారం ఖమ్మంలోని నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో 200 మంది పేదలకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు దండమూడి సీత, పృధ్వీ, చెరుకూరి హర్ష, చెరుకూరి అయాన్ లు పాల్గొన్నారు.

# నంబి గురుస్వామికి ప్రత్యేక పూజలు

### తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సామ పద్మ వెంకటరెడ్డి





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
నంబి గురుస్వామీ దేవాలయంలో నవపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంబి గురు స్వామి అధ్వర్యంలో అభిషేకం, అర్చన చేయించారు. మాజీ సర్పంచ్ పద్మా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నవాబు పేట్ మండల కేంద్రంలోని ప్రజల ఆశీర్వాదం, నంబి నంది స్వామీ వారి ఆశీర్వాదంతో భవిష్యత్‌లో గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ప్రత్యేక పూజ నిర్వహించి భగవంతుని వేడుకున్నారు. ఈ సంవత్సరం గ్రామంలో పాడిపంటలు, పశు సంపద, పండించి సంతోషంగా ఉండాలని రైతులందరికీ నమ్మి గురుస్వామి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని ఆయన గ్రామ ప్రజల ఆశీర్వాదాలు రైతన్నలందరూ దీవించబడరని పూజలు చేయడం జరిగిందన్నారు. మనిషి కేవలం ప్రయత్నం చేసేవాడు మాత్రమే. మనిషి జీవనం కొనసాగాలని దైవాదితమె అన్నారు. ప్రతి ఒక కుటుంబాన్ని మండల ప్రజలను, భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్త భజన మండలి, గ్రామస్తులు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దినసరి వేతన కూలీలు పెంచాలని ఏకగ్రీవ తీర్మానం

### కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి



**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
ఈనాడు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లులో రోజు వారిగా పని చేసే దినసరి కూలీలకు వేతనాలు,కూలి పెంచాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రైస్ మిల్లర్ల యాజమాన్యాన్ని కోరారు. బుధవారం రైస్ మిల్లర్స్ ఏరియాలో దిన కూలీల జనరల్ బాడీ సమావేశం సామల కోటమ్మ,చింతల ఎంకమ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా శీతల రోషపతి మాట్లాడుతూ రైస్ మిల్లర్లతో గతంలో చేసుకున్న రెండు సంవత్సరాల అగ్రిమెంట్ డిసెంబర్ 2024 నాటికి పూర్తి అవుతున్నందున తిరిగి అగ్రిమెంట్ చేసుకోనుటకు మిల్లర్స్ అసోసియేషన్ కి డిమాండ్ల కోరికల పత్రాన్ని ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని,గతంలో ఉన్న కూలి పై 50% పెంచాలని,అలవెన్సులు పెంచాలని, వీటితోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ల యూనియన్ నాయకులు జోగి వెంకన్న, దిన కూలీల యూనియన్ అధ్యక్షురాలు సాముల కోటమ్మ, చింతల వెంకమ్మ, మంగమ్మ,బుజ్జి,స్వరూప,నాగమణి, సునీత, కోటేశ్వరి,చంద్రకళ,సుజాత,రమణ పాల్గొన్నారు.